# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్
## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు
తండ్రి కె. రామయ్య నాయుడు
ఇంటి నెం. 2-33య1, అప్ స్టేర్స్,
సూరినేనివారి పల్లి
పాకాల మండలం, తిరుపతి జిల్లా
ఫోన్ నెం. 9440703168

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 38 /డి.నెం. 63 / 24, తేదీ. 17 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు తండ్రి కె. రామయ్య నాయుడు, తిరుపతి జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు తండ్రి కె. రామయ్య నాయుడు, తిరుపతి జిల్లా వారి లేఖ తేది. 04-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ కాకర్ల గురుస్వామి నాయుడు తండ్రి కె. రామయ్య నాయుడు, తిరుపతి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చుతున్న స్మార్ట్ మీటర్ల యొక్క ధరలను కమీషనరు వారు సమీక్షించి ధరలను ప్రక్క రాష్ట్రములను ప్రామాణికముగా తీసుకొని సరి చేయవలెయును.

జ) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చుతున్న స్మార్ట్ మీటర్లను కొనుగోలు చేయుటకు ఎపి ఇప్రొక్యూర్మెంట్ ద్వారా బహిరంగ పోటీ బిడ్డింగ్ నిర్వహించి బిడ్డర్‌ను ఎంపిక చేయడం జరిగినది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు అమర్చుచున్న స్మార్ట్ మీటర్ల ధరలు ఆంధ్రప్రదేశం ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువగా ఉండుటకు గల కారణాలు క్రింది పరికరాలను అదనముగా అందించబడుచున్నవి.

- యస్‌యమ్‌సి బాక్స్ వాతావరణ పరిస్థితులైన వర్షము, మంచు, అధిక ఉష్ణోగ్రత తదితరాల నుంచి మీటర్ మరియు అనుబంధ పరికరాల రక్షణ.

- యమ్‌సిసిబి అధిక కరెంటు, ఫాల్ట్ ప్రొటెక్షన్ తదితర లక్షణాలు కలిగి ఉంటుంది.
- ఎల్‌టి షంట్ కెపాసిటర్‌లు: పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల, వోల్టేజి రెగ్యులేషన్, ఎనర్జీ ఎఫిషన్సీ తదితరాలను అందిస్తాయి.
- ఎర్తింగ్ : వినియోగదారు మోటార్, స్మార్ట్ మీటర్ తదిదరాలకు రక్షణ కల్పిస్తుంది.
- వాతావరణ రక్షక ట్విన్‌కోర్ వైర్‌లు.

ఈ అనుబంధ పరికరాలు అదనముగా అందించుట వలన ఇతర రాష్ట్రాలలోని ధరలతో ఆంధ్రప్రదేశ్ లోని ధరలతో సరిపోల్చలేము.

వ్యవసాయమునకు స్మార్ట్ మీటర్‌ల అమరిక ధరను ప్రభుత్వమే భరించుచున్నందువలన వినియోగదారునిపై ఎలాంటి భారము లేదు.

2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీసుకొన్న అనాలోచిత నిర్ణయాల వలన పి.పి.ఎ.లను రద్దు చేయడం ద్వారా విద్యుత్ కొనుగోలు అదనపు భారమును నియంత్రించి వినియోగదారున్ని కాపాడాలి.

జ) ఎపియస్‌పిడిసియల్ క్రింద తెలిపిన విధంగా పునరుత్పాదక సంస్థలతో కొనుగోలు ఒప్పందాలు కలిగి ఉన్నది.

1) 221 వాయు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు - 3887.45 మె.వా.

2) 81 సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు - 3976 మె.వా.

3) 17 బయోమాస్, బయో గ్యాస్ తదితర ఒప్పందాలు - 128.8 మె.వా.

ఎపియస్‌పిడిసియల్ ఏ విద్యుత్ ఒప్పందమును రద్దుపరచలేదు.

అదనముగా మొత్తం ఆంధ్రరాష్ట్రమునకు 13003.95 మె.వా. సంప్రదాయ విద్యుత్ ఒప్పందములు కలవు.

3) గృహ వినియోగదారులను దారిద్య్ర రేఖకు దిగువనగల బిపిఎల్ అన్ని వర్గాల వినియోగదారులకు ప్రక్క రాష్ట్రముల నందు సరఫరా చేయు విధంగా ప్రతి వినియోగదారునికి కనీసం 200 యూనిట్ల వరకు ఉచితముగా సరఫరా చేయాలి.

జ) ఇది ప్రభుత్వ పరిధిలోని అంశము.

4) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు 10 హెచ్.పి. వరకు సోలార్ పంపుసెట్లు మరియు సోలార్ విద్యుత్‌ను సరఫరా చేయవలెయును.

జ)	ఇది ప్రభుత్వ పరిధిలోని అంశము.

5)	నాకు వ్యక్తిగతముగా విన్నవించుట కొరకు తిరుపతి బహిరంగ విచారణ సమయములో 30 నిమిషములు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

జ)	గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25 నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణను వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఎపిఇపిడిసిఎల్ / విశాఖపట్టణం నుండి తేది. 29-01-2024, 30-01-2024 మరియు 31-01-2024 వరకు అన్ని డివిజినల్ ఆఫీసులలోను మరియు సూపరింటెండింగ్ ఇంజనీరు / ఆపరేషన్ కార్యాలయములలో జరుపబడును. కావున మీరు పై తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫెరెన్స్‌లో పాల్గొని మీయొక్క సలహాలు / అభ్యంతరములను గౌరవ కమీషన్‌కు తెలుపగలరు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1.** దీ సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660**, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు